అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people

# జనగణన దేశాభివృద్ధికి పునాది



- ప్రతి ఒక్కరూ నమోదు చేసుకొని సహకరించాలి
- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

02

శుక్రవారం 5, జూన్ 2026 సంపుటి :03 సంచిక :116 పేజీలు :05 వెల ₹5



# గరిష్టం వంద శాతం




- రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువల సవరణ

నవరించిన భూముల మార్కెట్ విలువలు శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారికంగా వెల్లడించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు, ప్రముఖ ఆర్థిక నిపుణుడు అరవింద్ సుబ్రమణ్యం ఇచ్చిన నివేదిక ఆధారంగా, క్షేత్రస్థాయి పరిస్థితులను విస్తృతంగా అధ్యయనం చేసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన లోపాలను సరిదిద్దుతూ, ఈసారి ధరల సవరణను అత్యంత శాస్త్రీయంగా, హేతుబద్ధంగా చేపట్టామన్నారు. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా కొత్త విలువలను నాలుగు కేటగిరీలుగా వర్గీకరించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. వ్యవసాయ, అపార్ట్ మెంట్లు, ఓపెన్ ప్లాట్లన్నింటికీ ఈ కొత్త ధరలు వర్తిస్తాయి.

– అక్షరదర్బార్, హైదరాబాద్

- నేటి నుంచే కొత్త భూముల ధరలు అమల్లోకి
- వ్యవసాయ, అపార్ట్‌మెంట్లు, ఓపెన్ ప్లాట్లకు వర్తింపు
- శాస్త్రీయంగా భూముల విలువల హేతుబద్ధీకరణ..
- రిజిస్ట్రేషన్ చార్జీలలో మార్పు లేదు..
- మంత్రి పొంగులేటి

04

## పంట అవశేషాల కాల్చివేతపై నిషేధం

- ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

02

## ఆపరేషన్ సేఫ్ స్కూల్

- విద్యాసంస్థల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే జైలుకే
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

02




## రంగాపురంలో అగ్ని ప్రమాదం

- పీఏసీఎస్ మాజీ చైర్మన్ పామాయిల్ తోట దగ్ధం
- రూ.10 లక్షల ఆస్తి నష్టం - ఆవేదన వ్యక్తం చేసిన రైతు లింగారావు

03



## ఏసీబీ వలలో ఎఫ్ఆర్ఓ




- రూ.80 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్
- టేకు చెట్ల నరికివేత అనుమతి కోసం రూ.2 లక్షల డిమాండ్

02



# జనగణన దేశాభివృద్ధికి పునాది

- ప్రతి ఒక్కరూ నమోదు చేసుకొని సహకరించాలి
- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

అక్షరదర్బార్, హనుమకొండ: జనగణన దేశ అభివృద్ధికి పునాది వంటిదని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందించేందుకు ఇది అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అన్నారు. గురువారం హనుమకొండలోని తన క్యాంపు కార్యాలయంలో జనగణన కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేటర్లకు కలెక్టర్ తన కుటుంబ వివరాలను నమోదు చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన ద్వారా సేకరించే సమాచారం ఆధారంగానే విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల రూపకల్పన జరుగుతుందని తెలిపారు. అందువల్ల ప్రజలు ఎటువంటి సందేహాలకు తావివ్వకుండా ఎన్యూమరేటర్లకు పూర్తి, ఖచ్చితమైన సమాచారం అందించాలని కోరారు. ప్రతి కుటుంబం ఈ జాతీయ కార్యక్రమంలో బాధ్యతగా భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పిలుపునిచ్చారు.

# ఏసీబీ వలలో ఎఫ్ఆర్ఓ

- రూ.80 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్
- టేకు చెట్ల నరికివేత అనుమతి కోసం రూ.2 లక్షల డిమాండ్



అక్షరదర్బార్, జగిత్యాల: జగిత్యాల జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం భారీ ట్రాప్ నిర్వహించారు. అటవీ శాఖలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, లంచం తీసుకుంటున్న ఒక అధికారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కొడిమ్యాల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ)గా విధులు నిర్వహిస్తున్న గులాం మొయినుద్దీన్ ఏసీబీ వలలో చిక్కినట్లు అధికారులు ధృవీకరించారు.

### రూ. 2 లక్షల డిమాండ్


ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫిర్యాదుదారునికి సంబంధించిన 120 టేకు చెట్ల నరికివేతకు అనుమతి, అలాగే వాటి రవాణాకు సంబంధించిన పత్రాలు జారీ చేయడం కోసం రేంజ్ ఆఫీసర్ గులాం మొయినుద్దీన్ మొదటగా రూ.2 లక్షల లంచం డిమాండ్ చేశారు. బాధితుడు అంత ఇచ్చుకోలేనని బ్రతిమిలాడటంతో.. విడతల వారీగా చెల్లించేందుకు ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా నిందిత అధికారి ఇప్పటికే ఫిర్యాదుదారుడి నుంచి రూ.1 లక్ష నగదును తీసుకున్నట్లు ఏసీబీ ప్రాథమిక విచారణలో తేలింది.

### రెడ్ హ్యాండెడ్‌గా ట్రాప్

అధికారిక అనుమతులు పూర్తయిన తర్వాత, మిగిలిన లంచం మొత్తం కోసం అధికారి ఒత్తిడి తెచ్చారు. ఫిర్యాదుదారుడి అభ్యర్థన మేరకు మిగిలిన మొత్తాన్ని రూ.80 వేలకు తగ్గించారు. అయితే, లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. పథకం ప్రకారం గురువారం కొడిమ్యాల రేంజ్ కార్యాలయంలో బాధితుడి నుంచి రూ.80 వేల నగదును గులాం మొయినుద్దీన్ స్వీకరిస్తుండగా.. ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేసి, ఆయనను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందిత అధికారి నుంచి లంచం సొమ్ము రూ. 80 వేలను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.

# పంట అవశేషాల కాల్చివేతపై నిషేధం

- ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



అక్షరదర్బార్, హనుమకొండ: పంట అవశేషాలను కాల్చడం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు పర్యావరణ సమతుల్యత దెబ్బతిని, నేల సారవంతత తగ్గిపోవడం, ప్రజారోగ్యం ప్రమాదంలో పడటం వంటి తీవ్ర పరిణామాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో హనుమకొండ జిల్లా వ్యాప్తంగా పంట వ్యర్థాల కాల్చివేతను తక్షణమే నిషేధిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ చాహత్ బాజ్‌పాయ్ ఉత్తర్వులు జారీ చేశారు. వ్యవసాయ పంటల కోత అనంతరం పొలాల్లో మిగిలిపోయే పంట అవశేషాలను తగులబెట్టడం వల్ల హానికర వాయువులు వెలువడి వాతావరణ కాలుష్యం పెరగడమే కాకుండా, ప్రజల ఆరోగ్యం, మానవ జీవనం, రహదారి భద్రత మరియు పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. భూమిలోని సేంద్రియ పదార్థాలు, ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశించి భూసారం క్షీణిస్తుందని తెలిపారు. ప్రజా భద్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజా శాంతిభద్రతల దృష్ట్యా భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్)-2023 సెక్షన్ 163 కింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ జిల్లాలోని అన్ని గ్రామాలు, వ్యవసాయ భూములు, పొలాల్లో పంట అవశేషాల కాల్చివేతను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు నిషేధిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)-2023 సెక్షన్ 223 ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉల్లంఘన వల్ల ప్రజలకు ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు లేదా మానవ ప్రాణాలకు ప్రమాదం కలిగితే జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

### క్షేత్రస్థాయిలో అవగాహన

జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపీడీఓలు, వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పంట కోతల సమయంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ శాఖలు సమన్వయంతో పనిచేసి ఉత్తర్వులను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. "పంట అవశేషాలను కాల్చడం అంటే భూమాతను, పర్యావరణాన్ని, మన భవిష్యత్తును కాల్చినట్టే. రైతులు ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి. ప్రతి గ్రామం కాలుష్య రహితంగా, ప్రతి పొలం సారవంతంగా ఉండేలా అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పిలుపునిచ్చారు.

# ఆపరేషన్ సేఫ్ స్కూల్

- విద్యాసంస్థల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే జైలుకే
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



అక్షరదర్బార్, హనుమకొండ: వ్యాపారులు ఎవరైనా పాఠశాల, కళాశాల, ఇతర విద్యా సంస్థల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే జైలు జీవితం తప్పదని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు. మరి కొన్ని రోజుల్లో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు రీఓపెనింగ్ కు సిద్ధమవుతున్నాయి. అయితే, స్కూళ్లు, కాలేజీల పరిసరాల్లోని పాన్ షాపులు, ఇతర దుకాణాలు స్టూడెంట్లను చెడు అలవాట్ల వైపు మళ్లిస్తున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గుట్కా, సిగరెట్లు తదితర పొగాకు ఉత్పత్తులను విక్రయించడం ద్వారా విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడే ప్రమాదం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వరంగల్ కమిషనరేట్ పరిధిలో 'ఆపరేషన్ సేఫ్ స్కూల్' పేరుతో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. మైనర్లు, స్కూల్ స్టూడెంట్లకు గుట్కా, సిగరెట్లు వంటి పొగాకు ఉత్పత్తులు అమ్మకుండా విద్యాసంస్థల సమీపంలోని పాన్ షాపులు, ఇతర దుకాణాలను తనిఖీ చేస్తున్నారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి స్కూళ్లు, కాలేజీల పరిసరాలను టొబాకో ఫ్రీ జోన్లుగా మార్చేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీసులు చర్యలు తీసుకొనేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా విద్యా సంస్థల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులను నిషేధమని తెలియజేస్తూ రూపొందించిన గోడ పత్రికను సీపీ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ముఖ్యంగా విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలుగా మారకుండా చేపడుతున్న చర్యల్లో భాగంగా విద్యా సంస్థల పరిసరాల్లో పొగాకు విక్రయాలు నిషేదించబడ్డాయని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా విద్యా సంస్థల వద్ద విక్రయాలకు పాల్పడితే సిగరెట్ అండ్ అదర్ టొబాకో ప్రొడక్ట్స్ - 2003 యాక్ట్ క్రింద చర్యలు తీసుకోబడుతాయని, మైనర్లకు పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే జస్టిస్ జువైనల్ యాక్ట్ 2015 యాక్ట్ 77 ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా విద్యా సంస్థల వద్ద పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, సీసీఆర్ బీ ఏసీపీ డేవిడ్ రాజు, వరంగల్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ సుజాత, ఏఎస్ఐ రాజేందర్ ప్రసాద్ పాల్గొన్నారు

# బడిబాటను విజయవంతం చేయాలి

○ కలెక్టర్ స్నేహ శబరిష్

అక్షరదర్బార్, మహబూబాబాద్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన 'బడిబాట' కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుండి ఎంపీడీవోలు, మండల విద్యాశాఖ అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ స్కూళ్లలో కల్పిస్తున్న డిజిటల్ విద్య, ప్రత్యేక డైట్ మెనూ వంటి వసతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో 'అమ్మ ఆదర్శ పాఠశాల' పనులను వెంటనే పూర్తి చేయాలని, తాగునీరు, టాయిలెట్స్ ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. పాఠశాలల వంట సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రైవేట్ స్కూల్ బస్సుల ఫిట్నెస్‌ను తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్డీఓ మధుసూదన రాజు, డీఈఓ సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.





# రంగాపురంలో అగ్ని ప్రమాదం

○ పీఏసీఎస్ మాజీ చైర్మన్ పామాయిల్ తోట దగ్ధం

○ రూ.10 లక్షల ఆస్తి నష్టం - ఆవేదన వ్యక్తం చేసిన రైతు లింగారావు

అక్షరదర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామంలో గురువారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో మాజీ సింగిల్ విండో చైర్మన్, రైతు పోల్నేని లింగారావుకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆయనకు చెందిన ఏడు ఎకరాల పామాయిల్ తోట పూర్తిగా దగ్ధమైంది. బాధితుడు కథనం ప్రకారం... రంగాపురం శివారులోని తన వ్యవసాయ క్షేత్రంలో లింగారావు ఏడు ఎకరాల్లో పామాయిల్ తోట సాగు చేస్తున్నారు. గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా తోటలో మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ, గాలివేగానికి మంటలు వేగంగా వ్యాపించాయి. పామ్ ఆయిల్ తోట పూర్తిగా దగ్ధం అయింది

**రూ.10 లక్షల నష్టం**

ఈ అగ్ని ప్రమాదంలో ఏడు ఎకరాల్లో ఉన్న పామాయిల్ చెట్లతో పాటు డ్రిప్ ఇరిగేషన్ పైపులు, ఇతర వ్యవసాయ సామాగ్రి పూర్తిగా కాలిపోయాయని రైతు పోల్నేని లింగారావు తెలిపారు. దాదాపు రూ.10 లక్షల వరకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. "నాలుగేళ్లుగా కంటికి రెప్పలా కాపాడుకుంటున్న తోట. ఈ ఏడాది దిగుబడి వస్తుందని ఆశించాం. కానీ ఒక్కసారిగా అంతా బుగ్గిపాలైంది" అని ఆయన కన్నీటి పర్యంతమయ్యారు.

**ప్రభుత్వం ఆదుకోవాలి**

ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లేదా పొలం గట్లపై ఎవరైనా నిప్పు అంటించడం వల్ల ప్రమాదం జరిగి ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనా స్థలాన్ని వ్యవసాయ, రెవెన్యూ అధికారులు పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందించాలని కోరారు అలాగే ప్రభుత్వం స్పందించి తనను ఆదుకోవాలని, నష్టపరిహారం అందించాలని బాధిత రైతు లింగారావు విజ్ఞప్తి చేశారు.





## పచ్చదనం-పరిశుభ్రత
# ప్రతి ఒక్కరి బాధ్యత

○ కలెక్టర్ స్నేహ శబరిష్

అక్షరదర్బార్, మహబూబాబాద్ : గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పేర్కొన్నారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్'లో భాగంగా గూడూరు మండలం అప్పరాజుపల్లి, పొనుగోడు గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బాల్యవివాహాల నిర్మూలనకు, గంజాయి నిరోధానికి ప్రజలు సహకరించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి నగదు బహుమతి అందిస్తామని తెలిపారు. రైతులు రసాయన ఎరువులు తగ్గించి, సేంద్రియ పద్ధతుల్లో 'పంట మార్పిడి' విధానాన్ని అవలంబించాలని సూచించారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల నేల సారం దెబ్బతిని గాలి కాలుష్యం పెరుగుతుందని, దానికి ప్రత్యామ్నాయంగా 'ఖేత్ బచావో అభియాన్' పద్ధతులను పాటించాలన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల స్థలాలను, జనగణన ప్రక్రియను ఆమె పరిశీలించారు.

# ఈ నెల 10న తొర్రూరులో 'ఎస్బీఐ లైఫ్' ఉద్యోగ మేళా

అక్షరదర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా డీఆర్డీఏ–ఈజీఎంఎం ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన (బుధవారం) తొర్రూరులో భారీ ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూధన రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ ప్రైవేట్ సంస్థ "ఎస్బీఐ లైఫ్ ఇన్సురన్స్ కంపెనీ లిమిటెడ్" లో డెవలప్మెంట్ మేనేజర్, టైపిస్ట్, ఆఫీస్ సబ్ ఆర్డినేటర్, విలేజ్ లైఫ్ మిత్రా పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు జరుగుతాయి. టెన్త్, ఇంటర్, డిగ్రీ అర్హత కలిగి, 18 నుండి 45 ఏళ్ల లోపు ఉన్న గ్రామీణ ప్రాంత యువతీ యువకులు దీనికి అర్హులు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హత పత్రాల జిరాక్స్ కాపీలతో జూన్ 10న ఉదయం 10:30 గంటలకు తొర్రూరులోని 'మహిళా మండల సమాఖ్య కార్యాలయం' (అన్నారం క్రాస్ రోడ్, జెడ్పీఎస్ఎస్ హైస్కూల్ పక్కన) నందు హాజరుకావాలి. ఇతర వివరాల కోసం జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి. గణేష్ (8522054266) ను సంప్రదించవచ్చు.

## 'జనగణన' ఇండ్ల సర్వేను
# వేగంగా పూర్తి చేయాలి

అక్షరదర్బార్, మహబూబాబాద్ : జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న 'జనగణన – 2027' ఇండ్ల సర్వేను వేగంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో సర్వే ప్రగతిపై ఆమె సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు నమోదు చేస్తున్న వివరాలను తహసీల్దార్లు నిరంతరం తనిఖీ చేయాలన్నారు. తాళం వేసి ఉన్న ఇళ్లను మరోసారి సందర్శించి సమాచారం సేకరించాలని, ఎన్యూమరేటర్లు వివరాలను ఎప్పటికప్పుడు సూపర్‌వైజర్ లాగిన్‌కు సింక్ చేయాలని సూచించారు. తద్వారా జిల్లా నమోదు వివరాలు రాష్ట్రస్థాయిలో రికార్డు అవుతాయని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్, సీపీఓ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు పాల్గొన్నారు.



# ప్రజల అవసరాల ఆధారంగానే 'సమగ్ర' ప్రణాళికలు

**గట్ల కనపర్తి గ్రామసభలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

అక్షర దర్బార్, శాయంపేట : ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శాయంపేట మండలం గట్ల కనపర్తి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామసభల ప్రధాన ఉద్దేశ్యం గ్రామాల క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా గుర్తించి, మౌలిక సదుపాయాలు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి సమస్యలపై ప్రజల నుండి నేరుగా అభిప్రాయాలు సేకరించడమేనని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన పెన్షన్లు, రేషన్ కార్డులు, రైతు సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయో లేదో గ్రామస్థులే సామాజిక తనిఖీ ద్వారా పరిశీలించాలన్నారు. గ్రామ స్థాయి నుంచే బలమైన అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు కేటాయించి గ్రామాల ప్రగతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతతోనే పల్లె ప్రగతి

- సీజనల్ వ్యాధులపై అప్రమత్తత
- ములుగు 4వ వార్డు సభలో కౌన్సిలర్ గుంటోజు పావని పిలుపు

అక్షర దర్బార్, ములుగు : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో కౌన్సిలర్ గుంటోజు పావని ఆధ్వర్యంలో వార్డు సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డితో కలిసి హాజరైన కౌన్సిలర్ గుంటోజు పావని స్థానిక ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రకళ బిక్షపతి మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే పట్టణాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఇళ్లల్లో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల నివారణ, సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చన్నారు. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచి డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి కుటుంబం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజాప్రతినిధులు, కో–ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## గిన్నిస్ విజేతకు సొంత శాఖ 'సత్కార' గౌరవం

### మొగుళ్లపల్లి ఎంపీఓ సుభాష్ చంద్రబోస్‌ను అభినందించిన పంచాయతీ కార్యదర్శులు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : సంగీత వాయిద్య విభాగంలో అంతర్జాతీయ స్థాయి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన మొగుళ్లపల్లి మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) యు. సుభాష్ చంద్రబోస్‌ను గురువారం మండల పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సత్కరించారు. మొగుళ్లపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో కార్యదర్శులు ఆయనను శాలువాతో ఘనంగా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఆడిటోరియంలో నిర్వహించిన గిన్నిస్ అచీవర్స్ మీట్‌లో 22 దేశాల నుండి సుమారు 2000 మంది కళాకారులు పాల్గొనగా, అద్భుత ప్రతిభ కనబరిచిన 777 మంది విజేతల బృందంలో ఒకరుగా సుభాష్ చంద్రబోస్ కీబోర్డ్ వాయిద్య ప్రదర్శన ఇచ్చి గిన్నిస్ రికార్డులో చోటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ.. వృత్తిరీత్యా ప్రభుత్వ పరిపాలనా విధుల్లో నిరంతరం తీరిక లేకుండా ఉంటూ కూడా, తనలోని సంగీత కళను సజీవంగా ఉంచుకుని అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సాధించడం తమ మండలానికే గర్వకారణమన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొని ఎంపీఓ సుభాష్ చంద్రబోస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# గరిష్టం వంద శాతం

- రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువల సవరణ
- నేటి నుంచే కొత్త భూముల ధరలు అమల్లోకి
- వ్యవసాయ, అపార్ట్‌మెంట్లు, ఓపెన్ ప్లాట్లకు వర్తింపు
- శాస్త్రీయంగా భూముల విలువల హేతుబద్ధీకరణ..
- రిజిస్ట్రేషన్ చార్జీలలో మార్పు లేదు..
- మంత్రి పొంగులేటి




అక్షరదర్బార్, హైదరాబాద్ : సవరించిన భూముల మార్కెట్ విలువలు శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారికంగా వెల్లడించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు, ప్రముఖ ఆర్థిక నిపుణుడు అరవింద్ సుబ్రమణ్యం ఇచ్చిన నివేదిక ఆధారంగా, క్షేత్రస్థాయి పరిస్థితులను విస్తృతంగా అధ్యయనం చేసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన లోపాలను సరిదిద్దుతూ, ఈసారి ధరల సవరణను అత్యంత శాస్త్రీయంగా, హేతుబద్ధంగా చేపట్టామన్నారు. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా కొత్త విలువలను నాలుగు కేటగిరీలుగా వర్గీకరించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. వ్యవసాయ, అపార్ట్‌మెంట్లు, ఓపెన్ ప్లాట్లన్నింటికీ ఈ కొత్త ధరలు వర్తిస్తాయి. అయితే సామాన్యులపై, రియల్ ఎస్టేట్ రంగంపై అదనపు భారం పడకుండా ఉండటం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ధరల పెంపుపై గరిష్టంగా 100 శాతం పరిమితి విధించారు. కొన్ని ప్రధాన నగర ప్రాంతాల్లో ఓపెన్ మార్కెట్ ధరలకు, ప్రభుత్వ ధరలకు 500 శాతం నుండి 600 శాతం వ్యత్యాసం ఉన్నప్పటికీ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా పెంపును నియంత్రించారు.

### ప్రాంతాల వారీగా కనీస ప్రాథమిక ధరలు

రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో అభివృద్ధిని బట్టి కొత్త కనీస ధరలను ఇలా నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎకరాకు కనీస ధర రూ.2.75 లక్షలు. మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఎకరాకు కనీస ధర రూ.5 లక్షలు. హెచ్ఎండీఏ పరిధిలో ఎకరాకు కనీస ధర రూ.10 లక్షలు. ఔటర్ రింగ్ రోడ్డు కారిడార్ లో ఎకరాకు కనీస ధర రూ.15 లక్షలు. కోకపేట్, రాయదుర్గం వంటి ఐటీ హబ్‌లు, హైవేలు, రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్ పక్కన ఉన్న ప్రాంతాలకు గరిష్ట పెంపు వర్తిస్తుంది. ఇప్పటివరకు అపార్ట్‌మెంట్లలో ఫ్లోర్‌ను బట్టి రిజిస్ట్రేషన్ ధరల్లో వ్యత్యాసాలు ఉండి గందరగోళం నెలకొనేది. ఈ అసమానతలను తొలగిస్తూ ఇకపై ఒకే లొకేషన్‌లోని అపార్ట్‌మెంట్లలో అన్ని ఫ్లోర్లకు ఏకరూప ధరలను వర్తింపజేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

### రిజిస్ట్రేషన్ చార్జీలు పెరగవు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021–22లో కేవలం ఆరు నెలల వ్యవధిలోనే రెండుసార్లు ఎలాంటి క్షేత్రస్థాయి సర్వేలు లేకుండా అశాస్త్రీయంగా ధరలు పెంచడమే కాకుండా, రిజిస్ట్రేషన్ చార్జీలను 6 శాతం నుండి 7.5 శాతంకి పెంచిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలను (7.5శాతం) ఎట్టి పరిస్థితుల్లోనూ పెంచడం లేదని, కేవలం భూముల మార్కెట్ విలువలను మాత్రమే వాస్తవ పరిస్థితులకు దగ్గరగా సవరించామని స్పష్టం చేశారు. ఈ మార్పుల వల్ల భూ లావాదేవీల్లో మోసాలు తగ్గి పారదర్శకత పెరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పెరగడంతో పాటు సామాన్యుల భూములకు బ్యాంక్ లోన్లు, పరిహారాల రూపంలో సరైన మార్కెట్ విలువ లభిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## యువతకు 'నైపుణ్య' శిక్షణ

- ఉపాధికి బంగారు బాట
- పరకాలలో ఏటీసీ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

అక్షరదర్బార్, పరకాల : పరకాల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) కోసం ప్రతిపాదిత స్థలాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణ అందించి, వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంలో ఏటీసీ కేంద్రం కీలక భూమిక పోషిస్తుందన్నారు. పరకాలను భవిష్యత్‌లో ఒక అద్భుతమైన ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాజుపేట సమీపంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అధునాతన ప్రభుత్వ ఆసుపత్రి, ఏటీసీ కేంద్రాలను ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ భారీ ప్రాజెక్టులు పట్టణాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం పట్టణంలో జరుగుతున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల తహసీల్దార్ విజయలక్ష్మి , మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## సర్వపూర్‌కు 'ఆర్టీసీ' కల్పవల్లి

- పదేళ్ల నిరీక్షణకు తెర!
- పచ్చజెండా ఊపి బస్సు సౌకర్యాన్ని ప్రారంభించిన సర్పంచ్ భోగి శ్రీలత

అక్షరదర్బార్, నడికూడ: నడికూడ మండలం సర్వపూర్ గ్రామపంచాయతీలో నూతన బస్సు సేవలను గ్రామ సర్పంచ్ భోగి శ్రీలత ఆధ్వర్యంలో సంబరంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో రామకృష్ణ రిబ్బన్ కట్ చేయగా, సర్పంచ్ పచ్చజెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో గత పదేళ్లుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో నిత్యం విద్యార్థులు, కార్మికులు, వృద్ధులు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, గ్రామ ప్రజలకు ఇచ్చిన తన ఎన్నికల హామీని నేడు నెరవేర్చడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇదే వేదికపై ఇటీవల పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఘనంగా సన్మానించి, ప్రభుత్వ విద్య ప్రాధాన్యతను వివరించారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించినందుకు స్థానికులు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ బస్సు డ్రైవర్, కండక్టర్లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దండు లక్ష్మయ్య, వార్డు సభ్యులు, భోగి మనోహర్ స్వామి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పరకాల పంచాయతీరాజ్ ఏఈగా పి.కార్తీక్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



అక్షరదర్బార్, పరకాల: పరకాల పంచాయతీరాజ్ శాఖ నూతన అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ)గా పి. కార్తీక్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ ఏఈగా పనిచేసిన స్రీలత భూపాలపల్లికి బదిలీ కావడంతో, ఆ స్థానంలో కార్తీక్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా పరకాల ఇన్‌చార్జ్ ఎంపీడీవో రామకృష్ణతో పాటు పలువురు మండల అధికారులు నూతన ఏఈని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. తన పరిధిలోని శాఖా పరమైన అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ, గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన ప్రభుత్వ సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టపడిన 'క్యాడర్'కు కన్నీళ్లేనా?

- పదవులు వచ్చేసరికి పక్కనబెడతారా
- సిద్ధాంతాలు వీడి వచ్చిన వారికే అగ్రాసనమా?
- కాంగ్రెస్ సీనియర్ నేత లక్కం శంకర్ బహిరంగ విమర్శ

అక్షరదర్బార్, పరకాల (జూన్ 5): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం పదేళ్లపాటు ప్రతిపక్షంలో ఉండి రాత్రింబగల్లు కష్టపడిన పాత కార్యకర్తలను పూర్తిగా పక్కనబెట్టి, అధికారం వచ్చాక ఇతర పార్టీల నుండి చేరిన వారికి పదవులు, ప్రాధాన్యత కల్పించడం అత్యంత బాధాకరమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లక్కం శంకర్ తీవ్ర విమర్శలు చేశారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించిన పాత కార్యకర్తల ఆవేదనను కనీసం పట్టించుకోకపోగా, తమకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించిన వారిపై బెదిరింపులు, అక్రమ కేసులు, సస్పెన్షన్ చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలో చేరిన కొత్త నాయకులకు మాత్రమే అన్ని అవకాశాలు దక్కుతుండటంతో పాత క్యాడర్‌లో తీవ్ర అసంతృప్తి పెరుగుతోందన్నారు. పరకాల నియోజకవర్గంలో పాత కాంగ్రెస్ కార్యకర్తలకు జరుగుతున్న ఈ అన్యాయంపై జూన్ చివరి వారంలో వందమంది ముఖ్య అనుచరులు, కార్యకర్తలతో కలిసి రాజధానిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా కలిసి పూర్తి వివరాలు వివరించనున్నట్లు లక్కం శంకర్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.



## కేంద్ర ప్రభుత్వ వినాశకర విధానాలతోనే 'ప్రజలపై' మోయలేని భారాలు

- నామమాత్రపు మద్దతు ధరల పెంపు సిగ్గుచేటు
- నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట ఎంసీపీఐ (యూ) ధర్నా



అక్షర దర్బార్, నర్సంపేట : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న వినాశకర ఆర్థిక విధానాల వల్లే దేశంలో నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఎంసీపీఐ (యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆరోపించారు. గురువారం పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట ఎంసీపీఐ (యు) శ్రేణులు భారీ ఆందోళన చేపట్టి, ఆర్డీవో ఉమారాణికి వినతి పత్రం అందజేశారు. డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన ఈ నిరసనలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దారపు రమేష్ మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసరాల ధరలను మూడంతలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం వేశారన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని పక్కనబెట్టి, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ఉత్పత్తి ఖర్చులు పెరిగినా, కనీస పంటల మద్దతు ధరల చట్టం చేయకుండా నామమాత్రపు ధరల పెంపుతో ప్రచార ఆర్భాటం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్రం చిత్తశుద్ధితో ప్రజా ప్రయోజనాలను కాపాడాలని, లేనిపక్షంలో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కన్నం వెంకన్న, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యుడు కేశెట్టి సదానందం, డివిజన్ నాయకులు దామ సాంబయ్య, మార్త నాగరాజు, మార్త సుధ, గణిపాక బిందు, కల్లేపల్లి రాకేష్, సాగరిక పాల్గొన్నారు.

## తెలంగాణలో విద్యాశాఖ మంత్రి ఏరి?

- ప్రభుత్వ విద్యాసంస్థల సమస్యలను పట్టించుకోరా?
- వెంటనే నియమించాలి!
- వీసీకే రాష్ట్ర యూత్ అధ్యక్షుడు అంబాల అనిల్ కుమార్ డిమాండ్



అక్షర దర్బార్, చిట్యాల (జూన్ 5): తెలంగాణ రాష్ట్రంలో వెంటనే పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించి, విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విముక్త చిరుతల పార్టీ (విసికె) రాష్ట్ర యూత్ అధ్యక్షుడు అంబాల అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం చిట్యాల మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటుతున్నప్పటికీ విద్యాశాఖకు ప్రత్యేకంగా మంత్రిని నియమించకపోవడం అన్యాయమన్నారు. దీనివల్ల విద్యార్థులు, ప్రభుత్వ విద్యాలయాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు కనీస మౌలిక వసతులు లేక ప్రభుత్వం నుండి వచ్చే నిధుల కోసం ఎదురు చూస్తున్నాయన్నారు. ఈ నెలలోనే నూతన విద్యాసంస్థలు ప్రారంభం కాబోతున్నా సంబంధిత అధికారులు ప్రత్యామ్నాయ చర్యలపై స్పందించడం లేదని విమర్శించారు. ఇదే అదనుగా రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా బ్రాంచీలు తెరుస్తూ, పేద తల్లిదండ్రుల నుండి లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ దోచుకుంటున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి విద్యాశాఖ మంత్రిని నియమించి, ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడాలని డిమాండ్ చేశారు.

## ప్రగతి పథంలో పల్లెలు

- మల్హర్ రావు మండలంలో 'ప్రజాపాలన' గ్రామసభలు
- వర్షాకాల సన్నద్ధత, వ్యర్థాల నిర్వహణపై ప్రజలకు అధికారుల అవగాహన

అక్షర దర్బార్, మల్హర్ (జూన్ 5): మల్హర్ రావు మండల పరిధిలోని తాటిచెర్ల, అద్వాల పల్లి, చిన్నతుండ్ల, పెద్దతుండ్ల గ్రామ పంచాయతీలలో గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. తాటిచెర్లలో జరిగిన సభకు సర్పంచ్ బండి స్వామి అధ్యక్షత వహించారు. ఈ సభలకు మండలంలోని అన్ని లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు హాజరై, గ్రామాల భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను ప్రజలకు వివరించారు ఈ సభలకు మండలంలోని అన్ని లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు హాజరై, గ్రామాల భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా సన్నద్ధం కావాలని, విద్యుత్ ద్వారా జరిగే ప్రమాదాలను నివారించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు జల సంరక్షణ చర్యలు చేపట్టాలని, ఘన-ద్రవ వ్యర్థాల నిర్వహణలో 2026 సుప్రీంకోర్టు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు జల సంరక్షణ చర్యలు చేపట్టాలని, ఘన-ద్రవ వ్యర్థాల నిర్వహణలో 2026 సుప్రీంకోర్టు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అలాగే యువత డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని పోలీస్ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్, ఎంపీడీవో, సీఐ, ఎస్ఐ, ఐకేపీ ఏపీఎం, ఇరిగేషన్ డీఈ, ఏఈ, మండల వ్యవసాయ అధికారి, ఎలక్ట్రికల్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంఆర్వో, ఎంపీడీవో, సీఐ, ఎస్ఐ, ఐకేపీ ఏపీఎం, ఇరిగేషన్ డీఈ, ఏఈ, మండల వ్యవసాయ అధికారి, ఎలక్ట్రికల్ ఏఈ, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నకిలీ విత్తన వ్యాపారులపై నిఘా

- రైతులకు పోలీసుల అభయ హస్తం!
- చిట్యాల మండల గ్రామసభల్లో ఎస్ఐ పోచంపల్లి సతీష్ సూచనలు




అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల పరిధిలోని చల్లగరిగ, జూకల్, చిట్యాల, గుంటూరుపల్లి గ్రామాలలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం గ్రామసభలను నిర్వహించారు. చిట్యాల మండల పరిధిలోని చల్లగరిగ, జూకల్, చిట్యాల, గుంటూరుపల్లి గ్రామాలలో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా గ్రామసభలను నిర్వహించగా వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున ఈ సభల్లో పాల్గొన్న చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్‌రైతులకు పలు కీలక సూచనలు చేశారు ఈ కార్యక్రమాలలో స్థానిక పోలీస్ అధికారులు పాల్గొని మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులకు, రైతులకు పలు కీలక అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు., ఈ సందర్భంగా చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ మాట్లాడుతూ..రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్ల వద్దే కొని తప్పనిసరిగా రసీదు (బిల్లు) తీసుకోవాలని కోరారు. ప్రస్తుత వానాకాలం సీజన్లో రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్ల వద్దే విత్తనాలు కొనాలని, తప్పనిసరిగా రసీదు (బిల్లు) తీసుకోవాలని కోరారు.]. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే వెంటనే పోలీసులకు లేదా వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సీజన్‌లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, రైతులు పొలాల్లో ఉన్నప్పుడు చెట్ల కింద ఆశ్రయం పొందకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. ఈ సీజన్‌లో ఎల్‌నినో/లానినా ప్రభావం వల్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, రైతులు పొలం పనుల్లో ఉన్నప్పుడు వర్షం వస్తే చెట్ల కింద ఆశ్రయం పొందకూడదని హెచ్చరించారు. పిడుగుపాటు ప్రమాదాల నుండి తప్పించుకోవడానికి సురక్షిత ప్రాంతాలలో ఉండాలని తెలిపారు. పొలాల వద్ద గట్ల విషయంలో వచ్చే చిన్న చిన్న తగాదాలను పెద్దవి చేసుకొని శాంతిభద్రతల సమస్యలుగా మార్చుకోవద్దని, గొడవలకు దిగి ప్రాణాలు మీదికి తెచ్చుకోవద్దని హితవు పలికారు. పొలాల వద్ద గట్ల విషయంలో వచ్చే చిన్న చిన్న తగాదాలను పెద్దవి చేసుకొని శాంతిభద్రతల సమస్యలుగా మార్చుకోవద్దని హితవు పలికారు. ఎలాంటి సమస్యలైనా గ్రామంలో పెద్దల సమక్షంలో లేదా పోలీస్ స్టేషన్ పరిధిలో చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలే తప్ప, గొడవలకు దిగి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని స్పష్టం చేశారు. 'అరైవ్ అండ్ అలైవ్' నినాదంతో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ.. వర్షాకాలంలో రోడ్లు జారుడుగా ఉంటాయని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వేగ పరిమితి పాటించాలన్నారు. 'అరైవ్ అండ్ అలైవ్' నినాదంతో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో రోడ్లు జారుడుగా ఉంటాయని, వాహనదారులు వేగ పరిమితిని పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. స్వచ్ఛ గ్రామం ఆశయాలకు అనుగుణంగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. "స్వచ్ఛ గ్రామం – సురక్షిత జలవాయు, భారత్ మిషన్ (గ్రామీణ) ఆశయాలకు అనుగుణంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సభల ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సభల్లో హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, చంద్రమౌళి, కానిస్టేబుళ్లు సందీప్, అస్లాం, తహసీల్దార్ వసంత రావు, ఎంపీడీవో జయశ్రీ, సర్పంచులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిట్యాల హెడ్ కానిస్టేబుల్ యాకయ్య చంద్రమౌళి కానిస్టేబుల్స్ సందీప్ ఆస్లామ్, తహసిల్దార్ వసంత రావు, ఎంపీడీఓ జయశ్రీ సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు.



# శివాలయ పునర్నిర్మాణానికి రూ. లక్ష విరాళం

- దాతృత్వాన్ని చాటుకున్న పులి తిరుపతిరెడ్డి బ్రదర్స్

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామంలో పునర్నిర్మిస్తున్న కాకతీయ కాలం నాటి శివాలయానికి శ్రీ వెంకటేశ్వర పారాబాయిల్ రైస్ మిల్ యజమానులు పులి తిరుపతిరెడ్డి, పులి విజేందర్ రెడ్డి భారీ విరాళాన్ని అందజేశారు చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామంలో పునర్నిర్మిస్తున్న శివాలయానికి శ్రీ వెంకటేశ్వర పారాబైల్ రైస్ మిల్ ఓనర్స్ పులి తిరుపతిరెడ్డి పులి విజేందర్ రెడ్డి ఒక లక్ష రూపాయలు విరాళాన్ని ఆలయ అభివృద్ధి కమిటీకి గురువారం అందించారు., కాకతీయ కాలం నాటి శివాలయము శిథిలావస్థకు చేరుకుగా ఇటీవల ఆలయాన్ని పునర్నిర్మిస్తున్నారు. ఆలయ పునర్నిర్మాణ పనుల కోసం తమ వంతు సహాయంగా ఒక లక్ష రూపాయల నగదును గురువారం ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులకు అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఒక లక్ష రూపాయలు విరాళాన్ని ఆలయ అభివృద్ధి కమిటీకి గురువారం అందించారు., ఆలయ అభివృద్ధి కోసం తమవంతుగా లక్ష రూపాయల విరాళాన్ని అందించడం జరిగిందని పులి తిరుపతిరెడ్డి బ్రదర్స్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఊరికి 'సీసీ' రక్షణ కవచం

- మత్తుకు దూరంగా ఉండాలి
- మొగుళ్లపల్లి మండల గ్రామసభల్లో చిట్యాల సీఐ డి. మల్లేష్ పిలుపు



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మొగుళ్లపల్లి మండలం బంగ్లాపల్లె, కొరికిశాల, బద్దంపల్లి, ములకలపల్లి గ్రామాల్లో గురువారం సీసీ కెమెరాల ఏర్పాటు, డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిట్యాల సీఐ డి. మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో నేరాల నియంత్రణకు, శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు మూడో కన్నులా పనిచేస్తాయన్నారు. ఊరిలోని ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాల వద్ద కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. ఇదే క్రమంలో యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసై బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో డ్రగ్స్ విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని సీఐ హామీ ఇచ్చారు. ఈ సదస్సులో తహసీల్దార్ సునీత, ఎంపీడీఓ సురేందర్ గౌడ్, ఎంపీఓ సుభాష్ చంద్రబోస్, స్థానిక ఎస్సై సురేష్, సర్పంచులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేరరహిత సమాజమే లక్ష్యం

- తాడిచెర్లలో పోలీసుల 'దిశా నిర్దేశం'
- సైబర్ మోసాలు, గంజాపై ఉక్కుపాదం
- కాటారం సీఐ నాగార్జున రావు హెచ్చరిక



అక్షర దర్బార్, మల్హర్ : మల్హర్ రావు మండలం తాడిచెర్ల గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామ సభలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మల్హర్ రావు మండలం తాడిచెర్ల గ్రామంలో గురువారం నాడు ఏర్పాటు చేసిన గ్రామ సభలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు కాటారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) నాగార్జున రావు ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలకు చట్టాలపై, సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించారు. ఈ సభకు కాటారం సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి.ఐ) నాగార్జున రావు ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలకు చట్టాలపై, సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) నరేష్, ఎస్ఐ–2 రాజన్ పాల్గొన్నారు. సీఐ నాగార్జున రావు మాట్లాడుతూ.. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. డిజిటల్ మోసాలు పెరుగుతున్న తరుణంలో బ్యాంక్ వివరాలు, ఓటీపీ నంబర్లు ఎవరికీ చెప్పవద్దని, గుర్తుతెలియని లింకులను క్లిక్ చేసి నష్టపోవద్దని హెచ్చరించారు.

### సైబర్ నేరాల పట్ల అప్రమత్తత

డిజిటల్ మోసాలు పెరుగుతున్న తరుణంలో బ్యాంక్ వివరాలు, ఓటీపీ నంబర్లు ఎవరికీ చెప్పవద్దని, గుర్తుతెలియని లింకులను క్లిక్ చేసి ఆర్థికంగా నష్టపోవద్దని ప్రజలను హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.

### రోడ్డు భద్రత - ప్రాణ రక్షణ

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించాలని, అతివేగం ప్రమాదకరమని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

మహిళలు, బాలల రక్షణకు పోలీస్ శాఖ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, వేధింపులు జరిగితే తక్షణమే '100' నంబర్‌కు సమాచారం అందించాలన్నారు.

### మహిళల భద్రత & బాలల సంరక్షణ

మహిళలు, బాలల రక్షణకు పోలీస్ శాఖ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, వేధింపులు లేదా బాలల పట్ల అకృత్యాలు జరిగితే తక్షణమే '100' నంబర్ కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి రవాణా, విక్రయాలు లేదా గుడుంబా తయారీ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

### గంజాయి, గుడుంబాపై ఉక్కుపాదం

గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి రవాణా, విక్రయాలు లేదా గుడుంబా తయారీ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఐ నరేష్, ఎస్ఐ రాజన్ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతియుత వాతావరణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలన్నారు. అనంతరం ఎస్.ఐ. నరేష్, ఎస్.ఐ. రాజన్ మాట్లాడుతూ, గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని కోరారు.

# గాలివాన బీభత్సం

## రహదారిపై కూలిన చెట్టును తొలగించిన 'నైన్‌పాక' సర్పంచ్!

అక్షర దర్బార్, చిట్యాల : హఠాత్తుగా వీచిన గాలిదుమారం, భారీ వర్షం కారణంగా ప్రధాన రహదారిపై కూలిపోయి వాహనాల రాకపోకలను అడ్డుకున్న పెద్ద వృక్షాన్ని నైన్‌పాక గ్రామ సర్పంచ్ నక్క భాస్కర్ యాదవ్ తక్షణమే స్పందించి తొలగించారు. చిట్యాల మండలం నైన్‌పాక గ్రామ సమీపంలోని మెయిన్ రోడ్డుపై గురువారం ఈ ప్రమాదం జరిగింది. భారీ వృక్షం అడ్డంగా పడిపోవడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ పరిస్థితిని గమనించిన సర్పంచ్ నక్క భాస్కర్ యాదవ్ ఆలస్యం చేయకుండా క్షేత్రస్థాయికి చేరుకున్నారు. తన సొంత ట్రాక్టర్ సహాయంతో కూలిన చెట్టును రోడ్డు పక్కకు లాగించి రాకపోకలను పునరుద్ధరించారు. సకాలంలో స్పందించి ఇబ్బందిని తొలగించిన సర్పంచ్‌ను వాహనదారులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట యువ నాయకులు యాధండ్ల మహేష్, దొంతుల వెంకటేష్ ఉన్నారు.